## స్థానిక సమస్యలపై సర్వే, ఆందోళన ఫలితం



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలం బావురావు పెట గ్రామంలో సీపీఎం కృషి మూలంగా రెండు బోర్లు వెయ్య డం జరిగింది. 1,దళితవాడ బోర్ వేసి నెల దాటింది. 2, ఆదివాసీల వాడలో తేది:12/5/2025(ఈ రోజు) వెయ్య డం జరిగింది.రెండు బోర్లు ఒక్కసారే వెయ్యవల్సి ఉండ గా ఈ గ్రామంలో కొంత మంది అధిపత్యవాదులు ఇన్ని రోజులు బోర్ వెయ్యకుండ కుట్ర బుద్ధితో అపడం జరి గింది.స్థానిక సీపీఎం నాయకత్వం పట్టుదలతో అధికారు లపై ఒత్తిడి తీసుకురావడం కోసం ఒక్కసారి ధర్నా,మరొ క్క సారి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈరోజు ఆది వాసీల వాడలో క్రొత్త బోర్ వెయ్యడం జరిగింది.పోరాడి ఈ విజయాన్ని సాధించిన స్థానిక చెన్నూర్,బావురావు పే ట సీపీఎం,ప్రజా సంఘాల నాయకులకు,ప్రజలకు సీపీఎ ం మంచిర్యాలజిల్లా కమిటీ అభినందనలు తెలుపుతుంది.

## రోజులు గడుస్తున్న కాంట పెడుతలేరు



వాస్తవం : తంగళ్ళపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలోనివడ్లు కొంటలేరంటూ ఆగ్రహం వ్యక్తం చే సిన అన్నదాతలు.వడ్ల కొనుగోలు విషయంలో జాప్యం జరుగుతుందంటు మండిపడ్డ జిల్లెళ్ల గ్రామ రైతులు.జి ల్లేళ్ల గ్రామంలో ప్రధాన రహదారిపై బైఠాయించి ధ ర్నాకు దిగినా రైతులు.రైతుల ధర్నాతో రోడ్డుపై భారీ గా నిలిచిన వాహనాలు.

# పని ప్రదేశంలో లైంగిక వేధింపులా..?

ఒక మహిళ పని కోసం ఇంటి నుండి
కాలు బయటపెట్టిందంటే..ఆమె అవసరం
ఆ కుటుంబానికి చాల ఉందని అర్థం
పనిచేసే మహిళలను గౌరవించండి
పరాయి స్త్రీని గౌరవించలేని వాడు,
గాడిదతో సమానమన్నారు పెద్దలు
స్త్రీ ని చులకనగా చూడవద్దు
పనిలో అవంతరాలు కలిగించవద్దు






వాస్తవం : మందమర్రి

మంచిర్యాల జిల్లా మందమర్రి సింగరేణి ఏరియా లోని స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్ మందమర్రిలో ఏర్పాటు చేసిన సమావేశంలో...వర్క్ షాప్ టు క్రియేట్ అవేర్నెస్ సెక్సువల్ హరాస్మెంట్ ఆక్ట్,పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నివారణ- కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ పాల్గొని, శ్రీరాం పూర్ మందమర్రి , బెల్లంపల్లి ఏరియా.. నుండి హాజరై న ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీకి వారికి తమ సందేశా న్ని అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సమా వేశంలో.. ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ వారికి "పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నివారణ అనే అంశంపై" అవగాహన కల్పించడానికి వి.పార్వతీశం,విశాఖపట్నం, రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్, అడ్వకేట్ , ఎక్స్టర్నల్ ఫ్యాకల్టీ వారు విచ్చేసి ,పలు అంశాలపై మహిళలకు అవగాహన కల్పించారు.అధికారులు మాట్లాడుతూ.. ప ని ప్రదేశాలలో లైంగిక వేధింపులకు గురైనట్టయితే..సం బంధిత ఇంటర్నల్ కమిటీ మెంబర్లకి ఫిర్యాదు చేయవ చ్చన్నారు. ఇట్టి సమస్యల పరిష్కారానికి, ఈ కమిటీని నిర్ణయించినట్టు వారు తెలియజేశారు. మహిళా ఉద్యోగు లు ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా.. సంతోషకర మైన వాతావరణంలో పనులను చేసుకుంటూ..సంస్థ అ భివృద్ధికి పాటుపడాలని వారు అన్నారు.ఈ కార్యక్రమం లో ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్, వీ.టి.సి మేనేజ ర్ శంకర్, వీ.టీ.సీ ట్రైనింగ్ అధికారి అశోక్, శ్రీరాంపూ ర్ మందమర్రి , బెల్లంపల్లి ఏరియా నుండి ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అనుచిత పోస్టులు ప్రచురించిన వ్యక్తిపై ఫిర్యాదు

వాస్తవం : బాలాపూర్

"ఆపరేషన్ సింధూరం" కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ, సామా జిక మాధ్యమాలలో అవమానకరమైన విధంగా అనుచిత పోస్టులు ప్రచురించిన వ్యక్తి పై చర్య తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృ ష్ణారెడ్డి, రామిడివీర కర్ణ రెడ్డిల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశా రు.శ్రీనివాస్ అనే వ్యక్తి పబ్లిక్ అసెంబ్లీ అనే గ్రూప్లో అను చిత పోస్టులు ప్రచురించడం జరిగిందని, భారతీయ జన తా పార్టీ "ఆపరేషన్ సింధూరం"లో భాగంగా త్రివర్ణ పతా క యాత్రలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకు వ్య తిరేకంగా శ్రీనివాస్ చేసిన పోస్టులు దేశభక్తిని అవమానిం చే విధంగా ఉన్నాయని భావించి, ఆయన్ను విచారించి,సం బంధిత చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు



పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కా ర్పొరేటర్లు దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, జెక్కిడి మధుసూ దన్ రెడ్డి, శివకుమార్, అరవింద్, ప్రవీణ్ గౌడ్, హైందవి రెడ్డి, శశివర్ధన్ రెడ్డి,లక్ష్మీనారాయణ,జంగయ్య పాల్గొన్నారు.

# ఈటెల దిష్టిబొమ్మను దగ్ధం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

వాస్తవం : హుజురాబాద్

హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలం గాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్య లకు నిరసనగా యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ మండల అ ధ్యక్షులు పంజాల అరవింద్ ఆధ్వర్యంలో ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా అరవింద్ మా ట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ తెలంగాణ వచ్చిన తొలి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా వారు నిర్వహించిన బాధ్యతల వల్ల నేడు అనుభవిస్తున్న తెలంగాణ ప్రజల గోస వారికే చెందు తుందని వారు కేసీఆర్పై యుద్ధం చేస్తానని చెప్పి ఆలయ భూములను ఆక్రమించిన కేసులో ఎక్కడ జైల్లోకి వెళ్లాల్సి వస్తుందని భారతీయ జనతా పార్టీలోకి మారి బాగా మాసి న బురద బట్టలు వాషింగ్ మిషన్ లో వేస్తే ఎలా తెల్లబడ



తాయో బిజెపి పార్టీలో మారిన తర్వాత నేను అలానే ఉన్నా ను అని భ్రమ పడుతున్న. నాపైన ఎటువంటి అవినీతి మ రకలేదు అని నేడు రాష్ట్ర అభివృద్ధికి గడిచిన కొన్ని సంవ త్సరాలుగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపుల్లో గాడిద గుడ్డు సున్నా ప్రవేశపెడుతోంది. తె లంగాణ ప్రజలు గమనిస్తున్న తీరును వారు ఎలా మభ్య పెట్టాలో తెలియక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బురదజ ల్లే వ్యాఖ్యలు చేయడం మానుకొని తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం ప్రభుత్వం ఇవ్వవలసిన నిధులపై గట్టిగా మాట్లాడి దమ్ము ధైర్యం ఉంటే నిధులు తీసుకురావాలని డిమాండ్ చేస్తూ మరొక మారు ముఖ్యమంత్రిపై రాష్ట్ర మంత్రులపై గాని అనుచిత వ్యాఖ్యలు చేసినట్లయితే మా యూత్ కాంగ్రె స్ నాయకులు మిమ్మల్ని రోడ్ల మీద తిరగకుండా చేస్తామని హెచ్చరిస్తున్నాం అని అన్నారు.ఈకార్యక్రమంలో యూత్ మండల ఉపాధ్యక్షులు మేకల రాజ్ కుమార్, చల్లూరి విష్ణు వర్ధన్, సంపంగి అరుణ్, ప్రధాన కార్యదర్శి పంజాల రాజు యూత్ కాంగ్రెస్ నాయకులు గోస్కుల మధుకర్ బన్నీ, సం పత్, ఏనుగుల బన్నీ, కృష్ణంరాజు, సాయి, అజయ్, ప్రదీప్ , జాన్సన్, సాయి, హర్ష,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ విస్తరణకు అరుదైన అడుగు

## వేణుగోపాలస్వామి ఆలయానికి ఎదురింటి కొనుగోలు భక్తుల అభివృద్ధి ఆశయానికి తొలి మెట్టు



వాస్తవం : గీసుకొండ

గ్రామ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కోసం గీసుకొండలోని శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి దేవాలయం ముందున్న కీ.శే. ఆడెపు భద్రమ్మ ఇంటిని దేవాలయ కమిటీ కొనుగోలు చేయడం అభినందనీయమైన చర్యగా నిలిచింది. మొత్తం రూ.4 లక్షల విలువైన ఈ ఇంటికి ముందుగా బాయనాగా ఇచ్చిన రూ.1 లక్షకు తోడు, మిగిలిన రూ.3 లక్షలను తాజాగా చెల్లించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ ఏనుగుల సాంబరెడ్డి, వైస్ చైర్మన్ చాడ సంజీవరెడ్డి, కమిటీ సభ్యులు రామా కుమారస్వామి, బండారు నరేందర్, ముల్కు మార్కండేయ, ముల్కు సత్యనారాయణ, కర్ణకంటి రాంమూర్తి పాల్గొన్నారు.భద్రమ్మ కూతుళ్లు, అల్లుళ్లు ఇంటిని అమ్మకానికి ఒప్పుకుని ఆలయ అభివృద్ధికి సహకరించడం విశేషంగా గుర్తించబడింది.ఈ నిర్ణయం ఆలయ విస్తరణకు బీజం వేసే పరిణామంగా భక్తుల ఆశాజ్యోతిగా నిలుస్తోంది.

# అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం



వాస్తవం : గీసుకొండ

గీసుకొండ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన మేకల నర్సమ్మ అంత్యక్రియల ఖర్చులకు పెగళ్లపాటి లక్ష్మీనారాయణ మానవత్వంతో స్పందించి రూ. 5000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సహాయాన్ని మృతురాలి కుటుంబానికి అందజేయడం జరిగింది.ఈకార్యక్రమంలో గీసుకొండ సోషల్ సర్వీస్ టీం సభ్యులు మహ్మద్ సోనీ, యాదగిరి కుమారస్వామి, కోట రాంబాబు పాల్గొన్నారు.

# దమ్ముంటే లోకల్ బాడీ ఎన్నికలు పెట్టండి



## ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వాస్తవం : చేవెళ్ల

చేవెళ్ల మహేశ్వరం నియోజకవర్గంలోని జల్పల్లి మున్సిపాలిటీ ప్రీమియర్ ఫంక్షన్ హాల్‌లో కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల కింద లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన కార్యక్రమంలో బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి చేవెళ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మొత్తం 380 చెక్కులు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి కష్టం వస్తే ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక నానా ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు."ఈ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ ఆ హామీలను పూర్తిగా విస్మరించి ప్రజల విశ్వాసాన్ని ద్రోహించింది. ఇప్పటికీ ప్రజల్లోకి వెళ్లే ధైర్యం లేని విధంగా లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణను వాయిదా వేస్తున్నారు. దమ్ముంటే వెంటనే ఎన్నికలు పెట్టండి.ప్రజలే మీకు తగిన బుద్ధి చెబుతారు,"అని తీవ్రంగా ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.ప్రజాసంక్షేమే మా లక్ష్యం "మేము అధికారంలో ఉన్నప్పుడు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల ద్వారా పేద ప్రజ.

# ఉపాధి హామీ రక్షణ కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు



వాస్తవం : శంకరపట్నం

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పరిరక్షణ కోసం, నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20న దేశవ్యాప్త సమ్మె , గ్రామీణ బంద్ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులు, రైతులు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు పిలుపునిచ్చారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం శంకరపట్నం మండలం ముత్తారం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశము దగ్గరికి వెళ్లి కూలీల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వడ్ల రాజు మాట్లాడుతూ 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేంద్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగంలో, వ్యవసాయ రంగంలో తిరోగమన సంస్కరణలు, విధానాలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి జాతీయ గ్రామీణ ఉపాధి హామీని ఎత్తివేయాలని కుట్రలను చేస్తూ అనేక కొత్త జీవోలను తెస్తూ కార్మికుల బతుకులతో చెలగాటం ఆడుతున్నారని ధ్వజమెత్తారు.ప్రతి బడ్జెట్లో ఉపాధి హామీకి నిధులు తగ్గించడం ఎట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 1.10 కోట్ల మంది పైగా ఉపాధి హామీ కూలీలు ఉంటే అందులో 54.85 లక్షల మంది ఉపాధి హామీలో పని చేస్తున్నారని వారికి ఈ సంవత్సరము 12 కోట్ల పని దినాలు అవసరం ఉంటే కేంద్ర ప్రభుత్వము కేవలము 6.5 కోట్ల పని దినాలను మాత్రమే అనుమతించిందని అన్నారు. పెద్ద ఎత్తున కూలీల సంఖ్య పెరిగి పని దినాల డిమాండ్ పెరిగిన పరిస్థితులలో పని దినాలు పెంచేది పోయి ఎట్లా తగ్గిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీకి 2.5 లక్షల కోట్ల నిధులు కేటాయించాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజుకు కనీస వేతనం రూ. 600 ఇవ్వాలని, ఆధారిత చెల్లింపును నిలిపివేయాలని, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని, ప్రమాద బీమా సౌకర్యము 10 లక్షలు ఇవ్వాలని, పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలనే డిమాండ్ తో నిర్వహిస్తున్న గ్రామీణ బంద్, సమ్మెను పెద్ద ఎత్తున అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూలీలు కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఇసుక టాక్స్ పాలసీ తీసుకురావాలి

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ




వాస్తవం : తంగళ్లపల్లి

పెద్దపల్లి జిల్లాలో అమలవుతున్న ఇసుక టాక్స్ పాలసీని సిరిసిల్లలో కూడా అమలు చేయాలని కోరిన టోనీ.మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మాట్లాడిన నాయకులు.సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా ఇసుక పాలసీని తీసుకురావాలని మాట్లాడినా మండల అధ్యక్షుడు.జిల్లా ఇంచార్జీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి లు ఈ విషయంలో చొరవచూపాలని వేడుకోలు.గత ప్రభుత్వ హయంలో జరిగిన అవకతవలతోనే ఇసుక రవాణా విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకున్నట్లు పేర్కొన్న టోనీ.ప్రజా ప్రభుత్వంలో సామాన్యులకు సైతం ఇసుక అందుబాటులో ఉండేటట్లు నిర్ణయం తీసుకోవాలని కోరిన నేతలు.దూరాన్ని బట్టి ఇసుక రవాణాకు చాలన్ కట్టే విధంగా ఇసుక పాలసీని అమలు చేయాలని మాట్లాడిన టోనీ.అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటునే..సామాన్యులకు ఇసుక సరఫరాలో ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ జె టోనీ తో పాటు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




# గోడ ప్రతులు విడుదల చేసిన ఏ ఐ టి యు సి నాయకులు

## ఏ ఐ టి యు సి సెంట్రల్ సెక్రెటరీ అక్బర్ అలీ



వాస్తవం : క్యాతన్ పల్లి
ఆర్ కె పి సివిల్ కార్యాలయ ఆవరణలో మే 20వ తారీకు నిర్వహించే సమ్మె గోడ ప్రతులను ఏ ఐ టి యు సి సెంట్రల్ సెక్రెటరీ అక్బర్ అలీ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 44 చట్టాలను నాలుగు కోడులుగా చేస్తూ, కార్మికులను కట్టు బానిసలను చేసి, కార్మికులను ఎప్పుడైనా పనినుంచి తెలగించే అవకాశం యాజమాన్యానికి ఉంటది. ఉద్యోగ భద్రత ఉండదు, జీతం ఎప్పుడు ఇస్తారో తెలియదు, జీతం భద్రత ఉండదు. ఇలాంటి చట్టాలకు వ్యతిరేకంగా, కార్మిక వర్గం కాంట్రాక్టు కార్మికులు పాల్గొని ఈ సమ్మెను విజయవంతం చేయాలి, కొత్త బావులు రావాలన్నా, పబ్లిక్ సెక్టార్ బతకాలన్న ,ఇలాంటి చట్టాలు ఉండాలి, కార్మికులు సమ్మె చేసుకోవాలన్న మేనేజ్మెంట్ ని అడగాలన్న 44 చట్టాలు ఉండాలి, పని గంటలు పెంచుతూ కార్మిక వర్గాల అంచివేతకు గురి చేస్తున్న, ఈ నాలుగు కోట్స్ రద్దు చేయాలి. మే 20 తలపెట్టిన సమ్మెను కాంట్రాక్టు కార్మికులు పెర్మనెంట్ కార్మికులు అందరూ కలిసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్, కే, పి, ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య, మిట్టపల్లి పౌల్, సివిల్ ఫిట్ సెక్రెటరీ ముకుంద రెడ్డి కమిటీ మెంబర్లు హుస్సేన్, సి,హెచ్ ,పి, ఫిట్ కార్యదర్శి హరి రామకృష్ణ, ఏరియా హాస్పిటల్ ఫిట్ సెక్రెటరీ నరేంద్ర బట్టు, సివిల్ కార్మికులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో సైన్స్ విద్యకు నూతన ఊపిరి

## ఉపాధ్యాయుల నియామకంపై శాసనసభ్యుడిని కలిసిన ప్రిన్సిపాల్



వాస్తవం : ఆత్మకూరు
ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైన్స్ సెక్షన్లకు ఉపాధ్యాయుల పోస్టుల మంజూరుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ, కళాశాల ప్రిన్సిపాల్ బి. నరసింహారెడ్డి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. కొన్ని సంవత్సరాలుగా ఆత్మకూరు జూనియర్ కళాశాలలో ఆర్ట్స్ కోర్సులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. సైన్స్ కోర్సులకు అవసరమైన ఉపాధ్యాయుల లేమి కారణంగా విద్యార్థులు ఆసక్తి చూపడం తగ్గింది. చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులకు ఇది అనుకూలమైన కళాశాల అయినప్పటికీ, సైన్స్ సబ్జెక్టుల గైడెన్స్ లేక కొంత నిరుత్సాహం నెలకొంది. ఈ నేపథ్యంలో, ప్రభుత్వమే స్పందించి సైన్స్ బోధనకు అవసరమైన అధ్యాపక పోస్టులను మంజూరు చేయాలంటూ ప్రిన్సిపాల్ కోరారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని, ఈ విజ్ఞప్తిని శాసనసభ్యుడు ధన్యవాదంతో స్వీకరించారు.

# ఇనుగుర్తిలో వెంకటనర్సమ్మ వర్ధంతి

## ఎంపీ కుటుంబం సేవా కార్యక్రమాలతో స్మరణ



వాస్తవం : నెక్కొండ
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన మాతృమూర్తి వెంకటనర్సమ్మ 11వ వర్ధంతిని స్వగ్రామం ఇనుగుర్తిలో మంగళవారం కుటుంబసభ్యులతో కలిసి ఘనంగా జరిపారు. కుమారులు కిషన్, దేవేందర్, రవిచంద్ర, వెంకటేశ్వర్లు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి పిండ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నారాయణ-వెంకటనర్సమ్మల జ్ఞాపకార్థం నెలకొల్పిన 'స్మృతివనం'ను కుటుంబసభ్యులతో కలిసి సందర్శించి, వారి విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. కొబ్బరి కాయలు కొట్టి, గత స్మృతులను నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో కమలమ్మ, కిషన్-శశిరేఖ, దేవేందర్-ఇందిర, రవిచంద్ర-విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు-ఉమా మహేశ్వరి, మోహన్-వాసవి, శ్రీనివాస్, నాగరాజు, వెంకటేశ్వర్లు (పోలీస్)-పద్మ, గడ్డి శ్రీనివాస్ తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అలాగే శీలం సత్యనారాయణ-లక్ష్మి, సంగిశెట్టి సోమయ్య, శంకర్, ప్రభాకర్, ఆకుల గాంధీ, ఆకుతోట ఆదినారాయణ, వనం నాగయ్య తదితరులు స్మృతివనాన్ని సందర్శించి నారాయణ-వెంకటనర్సమ్మ విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించారు. వర్ధంతిని పురస్కరించుకొని పలువురు బ్రాహ్మణులకు నిత్యావసర సరుకులు, కొంత నగదు అందజేసి గౌరవించారు. అనంతరం సుమారు 1,000 మంది పేదలకు అన్నదానం నిర్వహించారు.

# భక్తిశ్రద్ధలతో రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు



వాస్తవం : అందోల్
వందల ఏళ్ల చరిత్ర కలిగిన భూనీల సమేత శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు అందోల్‌లో భక్తిశ్రద్ధతో ప్రారంభమయ్యాయి,ఈ నెల 13 నుండి 19 వరకు జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు హనుమాన్ చాలీసా పఠనాన్ని భక్తులు భక్తులతో జరిపారు. వారం రోజులపాటు జరిగే వివిధ కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు హనుమాన్ చాలీసా పఠనం భక్తులు 41 వేల సార్లు పఠిస్తూ తమ భక్తుని చాటుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ పూజారులు శ్యామ్ పంతులు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు

# బీరంగూడ గుట్ట దేవస్థానాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్



వాస్తవం : బీరంగూడ గుట్ట
తుంగతుర్తి నియోజకవర్గం ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ బీరంగూడ గుట్టలో ప్రసిద్ధి చెందిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమం నిర్వహించబడింది. వేద పండితులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వాదాలు పంచారు. దేవస్థానం ఈ.ఓ. శశిధర్ గుప్తా దయాకర్ ని పండిత కండువాతో సత్కరించారు. టెంపుల్ చైర్మన్ సుధాకర్ యాదవ్ ప్రత్యేకంగా ఆయనకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, శివాలయం ఆలయ సభ్యులు, ఇతర ప్రముఖ నాయకులు పాల్గొన్నారు. ఈ దర్శనంతో దేవస్థాన పరిసరాల్లో భక్తులలో ఉత్సాహం నెలకొంది.

# సీఎంను కలసిన ప్రభుత్వ విప్



## పలు అంశాలను ముఖ్యమంత్రితో చర్చించిన ప్రభుత్వ విప్

వాస్తవం : వేములవాడ
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారు హైదారాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఆలయ అభివృద్ధి పై, జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించడం జరిగింది. ఆలయ అభివృద్ధికై ఇటీవల శృంగేరి పీఠం వెళ్లి అనుమతులు తీసుకొని రావడం జరిగిందని త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి కానున్నట్లు తెలిపారు. అలాగే జరుగుతాన్న పరిణామాలు వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కాగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు త్వరితగతిన అభివృద్ధి పనులు ప్రారంభించాల్సిందిగా సూచించారు.

# పోడు భూముల్లో హక్కు పత్రాలు



వాస్తవం చెన్నూర్ ఆర్సీ
కోటపల్లి మండలం లోని బొప్పారం, ఎడగట్టా, పారిపెల్లి గ్రామాలలోని రైతులకు అటవీ పోడు భూములలో హక్కు పత్రాలు కలిగిన వారు మాత్రమే సాగు చేసుకోవాలని అనర్హులు సాగు చేయకూడదని అటవీ అధికారులు సమావేశం నిర్వహించిన్నారు. చట్టావ్యతిరేక పనులు చేయకూడదని అటవీ వన్య ప్రాణుల గూర్చి అవగాహనా చేసినారు. ఈ సమావేశంలో అటవీ క్షేత్రధికారి సదానందం కోటపల్లి మరియు రేంజి సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ భద్రత నడుమ సుందరీమణుల పర్యటన: సీపీ




వాస్తవం : హనుమకొండ

పోలీసుల భారీ భద్రత నడుమ బుధవారం ప్రపంచ సుందరీమణుల పర్యటన కొనసాగుతుందని వరంగల్ సీపీ సన్ప్రీత్ సింగ్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వర్ల్డ్ పోటీలకు సంబంధించి హెరిటేజ్ పర్యటనలో భాగంగా హనుమకొండ, వరంగల్ నగరాల్లో పర్యటిస్తున్న ప్రపంచ సుందరీమణుల భద్రత ఏర్పాట్లపై సీపీ సమావేశం నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

## పిడుగుపాటుతో పాడి గేదె మృతి



వాస్తవం : గీసుకొండ

గీసుగొండ మండలంలోని అనంతారం గ్రామంలో పిడుగుపాటుతో పాడి గేదె మృతి చెందింది. గ్రామానికి చెందిన కొంగరె విజయ్ ఎప్పటిలానే పశువులను కాచుతూ ఉండగా ఆకస్మాత్తుగా గాలిదుమారంతో కూడిన పిడుగు పడింది. ఈ ఘటనలో పాడి గేదె అక్కడికక్కడే మృతిచెందింది. విజయ్ కి స్వల్ప గాయాలు కాగా, ఘటన స్థలంలో స్పృహ తప్పి కుప్పకూలిపోయాడు. గ్రామస్థులు అతన్ని ఆసుపత్రికి తరలించారు.

## భాస్కర్ గౌడ్ ఆద్వర్యంలో బద్దెనపల్లి గ్రామ శాఖ కమిటీ ఏర్పాటు

వాస్తవం : తంగళ్లపల్లి

కేటీఆర్ సేనమండలఅధ్యక్షులు భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ సమయానికి ధాన్యాన్ని కొనకుండా రైతుల ఉసురు తీస్తున్న రాక్షస కాంగ్రెస్ ప్రభుత్వం. ఒకవైపు వడదెబ్బకు తాళలేక వడ్ల కుప్పలపైనే బలి అవుతున్న రైతన్నలు.. ఇంకోవైపు అందాల పోటీల్లో మునిగితేలుతున్న రైతు ద్రోహి రేవంత్ రెడ్డి నడుపుతున్న సోయి లేని పభుత్వం అని మండిపడ్డారు .తీరు మార్చుకోకపోతే రైతుల పక్షాన ఉద్యమిస్తామన్నారు.నూతనంగా ఎన్నికైన కేటీఆర్ సేన గ్రామ శాఖ అధ్యక్షులు సిలివేరి స్టెప్పి మాట్లాడుతూ అధికార పార్టీ చేస్తున్న మోసలను ప్రజాల కు వివరస్తూ ప్రభుత్వ వైకరిని ఎండగట్టి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు బి ఆర్ ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మల్లోసారి పార్టీ ని అధికారంలోకి తెచ్చేవరకు నిరంతరం పని చేస్తామన్నారు.ఇట్టి కార్యక్రమం లో కేటీఆర్ సేన బద్దెనపల్లి గ్రామ అధ్యక్షులుగా ఎన్నికైన సిలివేరి స్టెప్పి,ప్రధాన కార్యదర్శి కొలపురి రాజు, సోషల్ మీడియా ఇంచార్జ్ శివ



రాత్రి ఐలయ్య మండల ఉపాధ్యాక్షులు ,రేగుల రాజు,ప్రధాన కార్యదర్శి తౌటి శివ కృష్ణ, ఇంచార్జీ మామిడాల ఉమా శంకర్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు విష్ణుబాబు, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ,సీనియర్ నాయకులు, ఆవునూరి వెంకట్ రాములు, సిలువేరి చిరంజీవి, ఆగం రావు, యూత్ నాయకులు జాగృతి మండల యూత్ అధ్యక్షులు వినయ్, వికాస్, సన్నీ, విక్రమ్,అరవింద్, అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా యువజన అధ్యక్షుడిగా ప్రశాంత్

వాస్తవం : కాసిపేట

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా యువజన అధ్యక్షునిగా కాసిపేట మండలం సోమగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ఎన్ టి ఆర్ నగర్ కు చెందిన తోడేటి ప్రశాంతను నియమించినట్లు సంఘం వ్యవస్థాపకులు సింగం సత్తయ్య గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికుల కొరకు సర్వాయి పాపన్న సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు గీత కార్మికుల ఐక్యత కొరకు వారి హక్కుల కొరకు వారి అభివృద్ధి సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేసే విధంగా జిల్లా కమిటీలను వేయడం జరిగిందని ఆయన తెలిపారు రాజకీయ పార్టీలకు అతీతంగా సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం వ్యవహరిస్తుందని ఆయన తెలిపారు ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా యువజన అధ్యక్షునిగా నియ



మించిన సంఘం వ్యవస్థాపకులు సింగం సత్తయ్య రాష్ట్ర అధ్యక్షులు కోదూరు పరుశురామ్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు సంఘం బలోపేతం కొరకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం వ్యవస్థాపకులు సత్తయ్యరాష్ట్ర అధ్యక్షులు పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

# టి-జీ పాలీసెట్ ప్రవేశ పరీక్షలు

### పరిశీలించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లాలో టీ-జీ పాలిసెట్ ప్రవేశ పరీక్ష సజావుగా జరుగుతుందని రాజన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తంగళ్ళపల్లి,గీతా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న టి.జి.పాలిసెట్ - 2025 ఎంట్రెన్స్ ఎగ్జామ్ పరీక్ష మంగళవారం కేంద్రాలను పరిశీలించారు.ఈ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల తరగతి గదులన్నింటిని తిరిగి పరీక్ష విధానాన్ని తనిఖీ



చేశారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన సీ.సీ.టి.వి. కెమెరాలు పనితీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాలీసెట్ ప్రవేశ పరీక్ష సజావుగా ప్రశాంతంగా జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.తంగళ్ళపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను త్వరగా పూర్తి చేయాలని ప్రిన్సిపల్ శంకర్ నారాయణ ఆదేశించారు. అదే విధంగా పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన బోరునకు మోటర్ ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ కోరగా పంచాయతీ సెక్రటరీకి ప్రతిపాదనలు సమర్పించవలసిందిగా ప్రిన్సిపల్‌కు తెలిపారు.ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట (ప్రిన్సిపాల్) చీఫ్ సూపరింటెండెట్ శంకర్ నారాయణ,శారద,ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## అంతర్జాతీయ మొక్కల దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటించిన సమ్మయ్య

వాస్తవం : నెక్కొండ

నెక్కొండ పట్టణం బస్టాండ్ రోడ్ మదీనా లేడీస్ ఎంపోరియం షాపు వెనకాల అంతర్జాతీయ మొక్కల దినోత్సవం పురస్కరించుకొని మదీనా షాప్ యజమాని షంషీర్ వారి కోరిక మేరకు వారిచే మర్రి రావి వేప మొక్కలను నాటించడం జరిగింది.ఈ సందర్భంగా షంషీర్ మాట్లాడుతూ మా షాపులో కూలర్ ఫ్యాన్లు ఉన్నవి కానీ ఫలితం లేదు. వేడిగాలికి తట్టుకోలేక ఇబ్బంది పడుచున్నాం. వన ప్రేమికుడు సమ్మయ్య పిలుపుమేరకు మొక్కలు నాతో నాటించడం తను వెంటనే వాటిని సంరక్షణ చేయడం నీళ్లు పోయడం చెట్లను పెంచడం వీరి సేవలు మహా అద్భుతం మనీ సమ్మయ్య



ను కొనియాడి అభినందించారు.ఈ సందర్భంగా వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ కాలుష్యం నివారించడానికి పర్యావరణం పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి చెట్లను పెంచాలన్నారు.వాటిని మనం కాపాడితే అవి మనల్ని రక్షిస్తాయన్నారు. నేను నాటించిన ఈమొక్కలు వట వృక్షాలు కావాలని కార్బన్ డయాక్సైడ్‌ను ఆకర్షించుకొని ప్రజలకు పక్షులకు మంచి వాతావరణం ఆక్సిజన్ అందించాలని భగవంతుని వేడుకొనిప్రజలందరికీ అంతర్జాతీయ మొక్కలు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలోమహమ్మద్‌హమీద్ ధరావత్ బద్రునాయక్ పాల్గొన్నారు

# టీ-జీ పాలిసెట్ పరీక్ష ప్రశాంతం

### 95 శాతం మంది హాజరు

### రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**వాస్తవం : సిరిసిల్ల**

TS POLYCET 2025 CENTRES -PRESENT / ABSENT STATEMENT- RAJANNA SIRCILLA DISTRICT.

DC-08 POLYCET-2025 RAJANNA SIRCILLA DISTRICT ATTENDANCE SHEET

| S.No | Centre Code | Centre Name | Total Capacity | ALLOTTED M | ALLOTTED F | PRESENT M | PRESENT F | Total Present | ABSENT M | ABSENT F | Total Absent |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 1801 | SRRS Government Polytechnic,Agraharam, Sircilla | 408 | 181 | 227 | 165 | 214 | 379 | 16 | 13 | 29 |
| 2 | 1802 | Government Junior College(Boys),Near Ambedkar Chowk,Sircilla | 288 | 126 | 162 | 123 | 158 | 281 | 3 | 4 | 7 |
| 3 | 1804 | Kusuma Ramaiah ZPHS (BOYS),Near Ambedkar Chowk,Sircila | 360 | 135 | 225 | 129 | 219 | 348 | 6 | 6 | 12 |
| 4 | 1805 | ZPHS (Girls),Near Police Station,Geetha Nagar ,Sircilla | 312 | 142 | 170 | 136 | 166 | 302 | 6 | 4 | 10 |
| 5 | 1806 | Government Degree College,Agraharam,Sircilla | 288 | 131 | 157 | 122 | 149 | 271 | 9 | 8 | 17 |
| 6 | 1808 | ZPHS Nehru Nagar,Sircilla | 240 | 124 | 116 | 112 | 111 | 223 | 12 | 5 | 17 |
| 7 | 1812 | ZPHS THANGALLAPALLY, SIRCILLA | 240 | 116 | 124 | 107 | 116 | 223 | 9 | 8 | 17 |
| TOTAL STRENGTH | | | 2136 | 955 | 1181 | 894 | 1133 | 2027 | 61 | 48 | 109 |

| | M | F | TOTAL |
|---|---|---|---|
| PRESENT | 894 | 1133 | 2027 |
| PERCENTAGE | 93.6 | 95.93 | 94.89 |

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఏడు కేంద్రాల్లో మంగళవారం టీ-జీ పాలిసెట్ ప్రశాంతంగా ముగిసిందని రాజన్న సిరిసిల్ల జిల్లా పరీక్షల కో ఆర్డినేటర్ ప్రభాకరాచారి ఒక ప్రకటనలో తెలిపారు. అగ్రహారం పాలిటెక్నిక్ కళా శాల, సిరిసిల్ల బాలుర జూనియర్ కళాశాల, కుసుమ రామయ్య జడ్పీహెచ్ఎస్, గీతా నగర్ జడ్పిహెచ్ఎస్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అగ్రహారం,జడ్పిహెచ్ఎస్ నెహ్రూ నగర్,జెడ్పిహెచ్ఎస్ తంగళ్ళపల్లిలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఏడు పరీక్ష కేంద్రాల్లో కలిపి 2,136 విద్యార్థులు పరీక్ష రాయాల్సిఉండగా, 2,027 మంది హాజరు అయినట్లు జిల్లా కో ఆర్డినేటర్ తెలిపారు .బాలురు 894 మంది,బాలికలు 1,133 మంది కలిపి మొత్తం 2,027 మంది, 94.89 శాతం హాజరు నమోదైనట్లు వెల్లడించారు.

# రాష్ట్ర సమాచారశాఖ కమిషనర్‌గా నియమితులైన దేశాల భూపాల్



**వాస్తవం : రాజేంద్రనగర్**

రాష్ట్ర సమాచార కమిషనర్ గా రాజేంద్రనగర్ సర్కిల్ ఇంద్రారెడ్డినగర్ కు చెందిన న్యాయవాది దేశాల భూపాల్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామక్రిష్ణారావు జీఓ నెం 111 ద్వారా ఉత్తర్వులను జారీ చేశారు. రాష్ట్ర సమాచార కమిషనర్లుగా పి.వి శ్రీనివాసరావు, మోహిసినె పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్యరెడ్డిలు నియమితులయ్యారు. వీరు మూడు సంవత్సరాల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. సమాచార శాఖ కమిషనర్ గా ఎంపికైన దేశాల భూపాల్ న్యాయవాదిగా కొనసాగుతున్నారు. ఎం ఎ పొలిటికల్ సైన్స్ తో పాటు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్బీ పూర్తి చేశారు. మామిడిపూడి వెంకట రంగయ్య ఫౌండేషన్ (ఎంవీఎఫ్) ద్వారా ఆయన బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం చాలా సంవత్సరాలు పనిచేశారు. న్యాయ సలహా కేంద్రాలను ఏర్పాటు చేసి అనేక మందికి న్యాయ సలహాలను అందజేశారు. ప్రస్తుతం ఆయన కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ లో రాష్ట్ర కోకన్వీనర్‌గా పనిచేస్తున్నారు. దేశాల భూపాల్ రాష్ట్ర సమాచార కమిషనర్ నియమితులు కావడంతో ఆయన స్నేహితులు, స్థానికులు, జర్నలిస్టులు ఎస్.వీరాంజనేయులు, క్యాసారం శంకర్ రావు, అప్పారెడ్డి గూడెం భీమయ్య, ఎం.బాలసుబ్రమణ్యం, యు. శ్రీకాంత్ లు శుభాకాంక్షలు తెలియజేశారు.పీవీ నర్సింహ్మారావు పశువైద్య విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సంఘం నాయకుడు డాక్టర్ కాటం శ్రీధర్,ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ వన్నోజ్ సుదాకర్ లు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు.

# నాగయ్యపల్లె చెరువులో మట్టి దోపిడీ

### డిబీఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా

### అధికారులు స్పందించి పనులు నిలిపివేత



**వాస్తవం : ఆత్మకూర్**

నాగయ్యపల్లె గ్రామ చెరువులో అక్రమంగా మట్టి, మొరాన్ని తరలిస్తున్న మాఫియాపై డిబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ ఆధ్వర్యంలో తీవ్ర నిరసన జరిగింది. అధికారుల అనుమతి లేకుండా చెరువును తవ్వుతూ,మట్టిని అమ్మకానికి తరలిస్తున్న ప్రైవేటు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మూడు రోజుల క్రితం రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ శాఖలకు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడంతో, గ్రామస్తులతో కలిసి డిబీఎఫ్ నేతలు చెరువు వద్ద ధర్నా చేశారు. జెసిపి తవ్వకాన్ని అడ్డుకొని అధికారులకు సమాచారం అందించారు. తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, సీఐ సంతోష్ కుమార్, ఇరిగేషన్ ఏఈ జ్యోతిరాణి అక్కడకు చేరుకొని తవ్వకాలను నిలిపివేసారు. చెరువుకు అడ్డుగా నిర్మించిన అక్రమ రోడ్డు తొలగించారు. అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, యువజన కాంగ్రెస్ నేత గుండాల క్రాంతి, గ్రామ కాంగ్రెస్ నాయకులు, డిబీఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీసీసీఅధ్యక్షులు కుల రాజకీయాలు చేయడం సిగ్గుచేటు

### జమ్మికుంట మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్



**వాస్తవం : జమ్మికుంట**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గాంధీభవన్‌లో ఈటల రాజేందర్ గురించి మాట్లాడుతూ ఈటల రాజేందర్ రెడ్డి కులానికి చెందిన వాడివా లేదా ముదిరాజు వా అని మాట్లాడడం సిగ్గుమాలిన చర్య అని జమ్మికుంట మాజీ జడ్పిటిసి డాక్టర్. శ్రీరామ్ శ్యామ్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యల పైన మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ మాట్లాడితే, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఒక బీసీ అయి ఉండికూడా ముదిరాజ్ బిడ్డ అయిన ఈటల రాజేందర్ గురించి మాట్లాడడం సిగ్గుమాలిన చర్యగా వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పరుష పద జాలంతో ఈటల రాజేందర్ ని విమర్శించినప్పుడు పిసిసి అధ్యక్షులు జగ్గారెడ్డిని మందలించడం మానేసి ప్రజా ప్రజా నాయకుడు ఈటల రాజేందర్ కులం పై విమర్శ చేయడం సిగ్గుమాలిని చర్య అని అన్నారు.తెలంగాణ సభ్య సమాజం తలదించుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రజలు గమనిస్తున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజా పాలనను పక్కనపెట్టి కులాలతో రాజకీయ చేయడం కాంగ్రెస్ పార్టీకి ఆనవాయితీగా మారిందని వారు హెద్దేవ చేశారు. సమైక్యవాది అయిన జగ్గారెడ్డి తెలంగాణ ఉద్యమ నాయకుల పైన ఆనాడు దాడులు చేయించడమే కాకుండా సమైక్యరాగం పాడిన తెలంగాణ ద్రోహి గుర్తు చేశారు.ప్రజా పక్షపాతి నాయకుడైన ఈటెల రాజేందర్ పైన కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శలు చేయడం దొంగే దొంగ అన్నట్టుగా ఉందని ఎద్దేవా చేశారు.బీసీ, ముదిరాజ్ కులానికి చెందిన ఈటెల రాజేందర్ కులం గురించి మాట్లాడడం పిసిసి అధ్యక్షులకు తగదని వారి సందర్భంగా గుర్తు చేశారు.తెలంగాణ ఉద్యమ నాయకుడు ఈటల రాజేందర్ తెలంగాణ కోసం ఆనాడు కొట్లాడితేనే ఈనాడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడని, పిసిసి అధ్యక్షులుగా మహేష్ కుమార్ అయ్యాడని గుర్తు చేశారు. ఈటెల రాజేందర్ ప్రజా సమస్యల పైన మాట్లాడితే కాంగ్రెస్ నాయకులు కులం గురించి మాట్లాడడం తెలంగాణలోని బహుజన జాతిని అవమానపరిచినట్టుగా మాట్లాడడం తగదని వారు గుర్తు చేశారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తప్పక గుణపాఠం చెప్తారని సందర్భంగా వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చవలసిందిగా గుర్తు చేశారు.

# జుక్కల్‌లో అధ్వాన్నంగా పారిశుధ్యం

### పట్టించుకోని గ్రామ పంచాయతీ కార్యదర్శి



**వాస్తవం : నిజామాబాద్**

జుక్కల్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైంది.పంచాయతీ పరిధిలోని అన్ని వార్డులలో పారిశుధ్యం అధ్వాన్నంగా తయారైంది.ఇందుకు కారణం పంచాయతీ అధికారుల పర్యవేక్షణ లోపం, పంచాయతీ సెక్రటరీ నిర్లక్ష్యం వల్లే, అని పలువురు ఆరోపిస్తున్నారు. వార్డులలో రోడ్లకు ఇరువైపుల చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. రోజుల తరబడి చెత్త కుప్పలు కుళ్ళిపోవడంతో పాదచారులు దుర్వాసనలతో ఇబ్బందులు పడుతున్నారు. ఖాళీ స్థలాల్లో చెత్త వేస్తున్న వారి కి కనీసం అవగాహన కల్పించకుండా విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, చేతులు దులుపుకుంటున్నారు. సకాలం లో పంచాయతీ చెత్త బండి రాకపోవడమే అని పలువురు తెలుపుతున్నారు. అంతే కాకుండా సకాలంలో మురికి కాలువలలో పేరుకుపోయిన చెత్తను తొలగించక పోవడంతో మురికి కాలువలలో నీరు నిలువ ఉండి దోమలు వృద్ధి చెందుతున్నాయి. తద్వారా ఇండ్లలో దోమలు చేరి మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ తదితర వ్యాధులు వ్యాపిస్తున్నాయి. పంచాయితీ పరిధిలో పారిశుధ్యం సక్రమంగా ఉంటే ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉంటారని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పంచాయతీ అధికారులపై , పంచాయతీ సెక్రెటరీ పై చర్యలు తీసుకొని ప్రజలు కోరుతున్నారు.

# దాతల సహకారంతో పేదలకు అన్నదానం

## ప్రతీ అన్నం మెతుకుపై తినేవారి పేరు రాసి ఉటుంది 1481వ రోజుగా అన్నదానం మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

వాస్తవం : వేములవాడ

పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంతో పాటు పట్టణంలోని ప్రముఖ ఆలయాల ముందు యాచకులకు, అన్నార్తులకు, అభాగ్యులకు, పేదలకు దాతల సహకారంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యాన్నదానం కార్యక్రమం కొనసాగుతుంది.దాతల సహకారంతో 1481 వ రోజుగా మంగళవారం వేములవాడ పట్టణంలోని లక్ష్మీ గణపతి కాంప్లెక్స్, రాజన్న, భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అన్నదాతగా చింతలతడెం లాస్య –అశోక్ దంపతులు, శాశ్వత దాతలు జువ్వాడి వెంకటేశ్వరరావు– స్నేహలత దంపతులు, ప్రతాప సంపత్– స్వప్న దంప





తులు, నగుబోతు రవీందర్ –జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ– సాంబశివు దంపతులు, దేవరాజు –ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామదుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు ప్రజ్ఞ– శరత్ చంద్ర దంపతులు, శిరీష– సాయిచంద్ర దంపతులు, శర్వాణి– రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ల సహాయ సహకారాలతో అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ ప్రతినిధులు వెల్లడించారు.అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్ట్ సభ్యులను సంప్రదించాలని ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ కోరారు.ఈ అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి రవీందర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్,పాత సంతోష్,పొలాస రాజేందర్, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్, తదితరులు పాల్గొన్నారు.తనయుడి బర్త్ డేలో తండ్రి రోగులకు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ వేములవాడ శివారు తిప్పాపూర్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో మై వేములవాడ చారిటబుల్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ తన కుమారుని జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పేషెంట్లకు బ్రెడ్ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. వీరి వెంట ట్రస్ట్ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పాత సంతోష్, పసుల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

---

# రాజన్న ఆలయ మూసివేత వదంతులు నమ్మకండి



## ఆలయ ఈవో వినోద్ రెడ్డి

వాస్తవం : వేములవాడ (ఆర్ సి ఇంచార్జ్)

తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద శైవక్షేత్రమైన దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా ఆలయ మూసివేత పై సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న వదంతులను భక్తులు, ప్రజలు ఎవరు నమ్మవద్దని రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయ ఓపెన్ స్లాబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జూన్ 15న ఆలయం మూసి వేస్తున్నట్లు వస్తున్న వదంతులను ఎవరు నమ్మవద్దని, అవి కేవలం అపోహలు మాత్రమేనని ఆయన కొట్టి పారేశారు. ఆలయ పునర్నిర్మాణ పనులు చేపడితే ముందుగా వచ్చేటటువంటి భక్తులకు రాజన్న అనుబంధాలయమైన భీమేశ్వర ఆలయంలో సకల సౌకర్యాలు ఏర్పాటు చేసిన తర్వాతే అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వివరించారు. శృంగేరి పీఠాధిపతి అనుమతులు, దేవాదాయ, ధర్మదాయ శాఖ సలహాలు సూచనలు, రాష్ట్ర ప్రభుత్వ తోడ్పాటు, స్థానిక ఎమ్మెల్యే కృషితో ఆలయాన్ని సర్వంగ సుందరంగా తీర్చిదిద్దబోతున్నట్లు దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

---

# మహిళల ఆర్థికాభివృద్ధికి మహిళా డెయిరీ

## రేవూరి ప్రకాష్ రెడ్డి

వాస్తవం : పరకాల ఆర్ సి

పరకాల నియోజకవర్గంలోని దామెరలో మహిళా రైతుల ఆర్థికాభివృద్ధి కోసం ప్రత్యేక మహిళా డెయిరీని ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు.మంగళవారం ముల్కనూరు మహిళా సొసైటీలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా వరంగల్, హనుమకొండ కలెక్టర్లు పి.ప్రావీణ్య, డా.సత్య శారద, గ్రామీణ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు. ముల్కనూరు డెయిరీ ద్వారా మహిళా రైతులకు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.ఐదు మండలాల్లో 53 కోఆపరేటివ్ సంఘాలు రిజిస్ట్రేషన్ పూర్తయ్యాయి.త్వరలో దామెరలో డె



యిరీ ప్రారంభించబడుతుంది. స్వచ్ఛమైన పాలు అందించడంతోపాటు,మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం," అన్నారు రేవూరి.ఈ కార్యక్రమంలో అధికారులు మేన శ్రీను, కౌసల్యదేవి, పలువురు మహిళా రైతులు పాల్గొన్నారు.

---

# పాదచారులే ట్రాఫిక్ పోలీసులు

## సిగ్నలింగ్ వ్యవస్థ లేక వాహనదారుల పాట్లు ట్రాఫిక్ సార్లు జర ఇటు చూడండి

వాస్తవం : రాజేంద్రనగర్

పాదచారులే ట్రాఫిక్ ను నియంత్రిస్తూ రోడ్డు దాటాల్సిన పరిస్థితి. రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవ్ పల్లి డివిజన్ ఒడంగడ్డ చౌరస్తా వద్ద రోడ్డు దాటే సమయంలో పాదచారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ చౌరస్తా వద్ద వాహనాల రద్దీ విపరీతంగా పెరిగిపోయింది. ఇటు పాదచారులకు అటు వాహనదారుల రాకపోకలకు నియంత్రణ లేకపోవడంతో ట్రాఫిక్ సమస్యలు నిత్యకృత్యమైపోయాయని స్థానికులు సూచిస్తున్నారు. ఈ చౌరస్తా వద్ద పాదచారులు రోడ్డు దాటాలంటే డివైడర్ మధ్యలో రెండు అడుగుల వెడల్పుతో ఉన్న సందే శరణ్యం. ఆ సందులో నుండి ఒక్కసారిగా జనాలు వస్తుండడంతో ప్రమాదాలు కూడా చేసుకుంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. స్పీడ్ బ్రేకర్లు, సిగ్నలింగ్ వ్యవస్థ లేక పాదచారులు, వాహనాల రాకపోకలకు నియంత్రణ లేకుండా పోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.రోడ్డును దాటే క్రమంలో పిల్లలు, వృద్ధులు, వికలాంగుల అవస్థలు వర్ణనాతీతం. ఫుట్పాత్ ఆక్రమణలు కూడా ట్రాఫిక్



సమస్యలకు కారణం అవుతున్నాయని పాదచారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అందరూ పనులు ముగించుకొని వచ్చే సాయంత్రం సమయాలలో ఈ ప్రాంతం మొత్తం తీవ్ర ట్రాఫిక్ రద్దీకి నిలయంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ వాహనం ఎక్కడి నుండి వచ్చి ఢీ కొడుతుందోననే భయంతో రోడ్డును దాటాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు వాపోతున్నారు. పాదచారులకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వాస్తవం : మంచిర్యాల జిల్లా (ప్రతినిధి)**

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేసే బాధ్యత ఉపాధ్యాయులతోనే సాధ్యం అవుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం నస్పూర్ మండలం తీగల్ పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి ఆయన జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్యతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉత్తమ విలువలు, ఆదర్శ జీవనం, సమాజ శ్రేయస్సు కొరకు తీర్చిదిద్దాలని ఆయన కోరారు. ఉపాధ్యాయుల అనుభవాలు విద్యార్థిని, విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతగానో మేలు చేస్తాయని చెప్పారు. ఉపాధ్యాయులు శిక్షణలలో తాము నేర్చుకుంటూ విద్యాబోధన చేసినప్పుడే విద్యార్థులలో గుణాత్మకమైన మార్పులు పెంపొందుతుందని వివరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న శిక్షణ తరగతులు నూతన విషయాలను తెలియజేస్తాయని స్పష్టం చేశారు. ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణలో వివరిస్తున్న అంశాలను ఆకళింపు చేసుకొని పాఠశాల స్థాయికి తీసుకువెళ్ళి విద్యార్థులలో ఆశించిన మార్పుల సాధన తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలో సమగ్ర శిక్ష సమన్వయకర్తలు చౌదరి, సత్యనారాయణమూర్తి, కోర్స్ డైరెక్టర్ జి రామన్న, రిసోర్స్ పర్సన్లు మహేష్, రాజేశ్వరి, రమేష్, రాజన్న, వివిధ మండలాలకు చెందిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# గాలి వాన బీభత్సం



**వాస్తవం : ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలంలోని చిక్కుడువానిపల్లి గ్రామంలో మంగళ వారం రోజున సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం పడడంతో తో కరెంటు స్తంభాలు విరిగిపడ్డాయి,చింతమడక శంకరయ్య ఇంటిమీది రేకులు కొట్టుకపోగా అతని.భార్యకు స్వల్ప గాయంఅయింది ఈదురు గాలులతో కూడిన వర్షం పడగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**వాస్తవం : ఇల్లంతకుంట**

ఇల్లంతకుంటమండలం పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన శ్రావనపెల్లి లక్ష్మణ్ ఇటీవలఅనారోగ్యంతో మరణించిగ వారి కుటుంబానికి ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి నవీన్ రెడ్డి మంగళవారం రోజు 5,000/-రూఆర్థిక సహాయం అందజేశారు.వారి కుటుంబానికి అండగా ఉంటానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు గన్నేరపు నర్సయ్య,పసుల నర్సయ్య,గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పసుల బక్కోల్ల నరేష్ కేతిరెడ్డి శరత్ రెడ్డి,అంతగిరి కేశవులు,అంతగిరి రాజు,బట్టు అనిల్,బంగారి రాజు,కాసుపాక శ్రీను, శనిగరం బాలయ్య,కొంరయ్య,పసుల భూమేశ్,శ్రావనపెల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ పమేల సత్పతి

**వాస్తవం : సైదాపూర్ ప్రతినిధి**

సైదాపూర్ మండలంలోని దుద్దెనపల్లి, బొమ్మకల్ గ్రామాల్లో భూ సమస్యలు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని మండలంలోని ఆయా గ్రామాల రైతులు, ప్రజలు రెవెన్యూ అవగాహన సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి సూచించారు. రెండవ రోజు దుద్దెనపల్లి, బొమ్మకల్ గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు ఆమె హాజరయ్యారు. స్థానిక రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ భూభారతి పథకం ద్వారా భూములకు సంబంధించిన వివాదాలు, యాజమాన్య హక్కులు, రికార్డుల సవరణ వంటి సమస్యలను పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కరించవచ్చునని అన్నారు. సదస్సులో రైతుల నుంచి భూసమస్యలకు సంబంధించి అర్జీలను స్వీకరించిన కలెక్టర్, వీటిని తక్షణమే పరిశీలించి పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రావుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండారపు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చిన్న వెంకటేశం, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మామిడి తోటలో నిర్లక్ష్యం భారీ మూల్యం

**వాస్తవం : ఏర్గట్ల**

మండల కేంద్రంలోని మామిడి తోట రైతులకు పంట దిగుబడికి పలు సలహాలు సూచనలు చేస్తున్న ఉద్యాన అధికారి రుద్ర వినాయక్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ... మామిడి దిగుబడి చేతికి వస్తోంది. మరో వారం నుంచి పది రోజుల్లో కోత పూర్తవుతుంది. కాయలు పూర్తిగా కోసిన తర్వాత తోటలను నిర్లక్ష్యం చేయకుండా ఇప్పటి నుంచే తిరిగి సస్య రక్షణ చర్యలు చేపడితేనే రాబోయే కాలంలో మంచి దిగుబడి వస్తుంది. కోత తర్వాత ఇలా చేయండి. మామిడి కాయలు కోసిన తర్వాత 15 రోజుల పాటు చెట్లకు విశ్రాంతినివ్వాలి. ఎందుకంటే వేసవిలో ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొని కాయల వృద్ధికి ఆహారాన్ని తయారు చేసి అందించడం వల్ల చెట్లు శక్తిని కోల్పోతాయి. విశ్రాంతి నిస్తే మళ్లీ శక్తిని పొందుతాయి. అప్పుడు కొమ్మల కత్తిరింపు ప్రారంభించాలి. ఈ కొమ్మ కత్తిరింపులలో భాగంగా ఎండిన మరియు అడ్డదిడ్డంగా పెరిగిన కొమ్మలను, చీడ పీడలు ఆశించిన కొమ్మలను తీసివేయడం ద్వారా చెట్టు లోపలకి గాలి వెలుతురు బాగా అంది చీడ పీడల బెడద తగ్గుతుంది. ఈ కొమ్మల కత్తిరింపులను జులై నెలాఖరు వరకు పూర్తి చేయాలి. ఇలా కత్తిరించిన కొమ్మల చివర కాపర్ సంబంధిత శిలీంద్రనాశిని లేదా బావిస్టిన్ పూయాలి. కాయల కోత తర్వాత తోటల్లో పడి ఉన్న టెంకలు, ఎండు పుల్లలను ఏరి కాల్చివేయాలి. తొలకరి వర్షాలు ఆలస్యమైనప్పుడు చెట్టుకు ఒక నీటితడిని అందించవచ్చు,వర్షాలు లేదా నీటి తడితో నేల పదనుగా మారిన తరువాత పశువుల ఎరువు లేదా వర్మి కంపోస్టును మొక్కల మొదళ్ల చుట్టూ వేసి చెట్లమధ్యన దున్నాలి. చిన్నచెట్లు గల తోటల్లో పెసర, మినుము, అలసంద, వేరు సెనగ, అల్లం, కూరగాయలు తదితర అంతర పంటలను లేదా జనుము, జీలుగ, పిల్లి పెసర తదితర పచ్చిరొట్ట పంటలను వేసుకోవచ్చు. సస్య రక్షణ తేనెమంచు పురుగు ముందస్తు నిరోధానికిగాను సెప్టెంబరు తరువాత లీటరు నీటికి 2 మి.లీ క్లోరిపైరిఫాస్ వంతున కలిపి చెట్లపై పిచి కారీ చేయాలి. ఎరువుల యాజమాన్యం అని అన్నారుచెట్ల వయసును బట్టి పదేళ్ల వయసుగల చెట్టుకు 2 కిలోల యూరియా, 5 కిలోల సూపర్ ఫాస్ఫేట్, కిలోన్నర పొటాష్ ఎరువులను వేయాలి. కొత్త చిగుర్లు వచ్చే సమయంలో ఒక్కో చెట్టుకు 5 గ్రా. జింక్ సల్ఫేటు 2 గ్రా. బోరాక్స్, 10 గ్రా. యూరియా ఒక లీటర్కు కలిపి పిచి కారీ చేయాలి. అక్టోబరు తొలివారంలో పొటా షియం నైట్రేట్ 10 గ్రాములు లీటరు నీటికి కలిపి చల్లాలి. డిసెంబరు మొదటిపక్షంలో తేలికపాటి నీటితడిని ఇవ్వాలి. బిందు సేద్యంగల రైతులు రసాయన ఎరువులను బిందు సేద్య పరికరాల ద్వారా (ఫర్టిగేషన్) అందించవచ్చు. ఇందుకు నీటిలో కరిగే రసాయన ఎరువులను వాడాలి అని అన్నారు.



# హుజురాబాద్ మిగిలిన 5,000 దళిత బంధు లబ్ధిదారులకు వెంటనే రెండవ విడత నిధులు విడుదల చేయండి



## కరీంనగర్ కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

వాస్తవం : హుజురాబాద్

హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన దళిత బంధు పథకంలో ఇంకా మంజూరు కాకుండా మిగిలిపోయిన సుమారు 5,000 లబ్ధిదారులకు తక్షణమే రెండవ విడత నిధులు విడుదల చేయాలని కోరుతూ,హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ జిల్లా కలెక్టర్ ని సోమవారం కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. .తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన దళిత బంధు పథకాన్ని ప్రారంభించిన తెలంగాణ తొలి సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. హుజురాబాద్ నియోజకవర్గానికి ఈ పథకం కింద 18,000 లబ్ధిదారులకు రూ.10 లక్షల చొప్పున మంజూరు చేసిన నిధులు ఒక దిశగా మార్గదర్శకంగా నిలిచాయి. ఇప్పటివరకు 13,000 మందికి నిధులు విడుదలై, వారు తమ యూనిట్లను విజయవంతంగా అమలు చేసుకున్నారు. అయితే మిగిలిన సుమారు 5,000 మంది లబ్ధిదారులు ఇప్పటికీ ఎదురుచూస్తున్నారు. వారి ఖాతాల్లో పైసలు జమ అయినప్పటికీ వాటిని ఫ్రీజ్ చేసి ఉంచడమే వారి కుటుంబాల ఆర్థిక స్థితిని దెబ్బతీసింది.ఈ నిధుల విడుదలకు ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసినా, ఇప్పటికీ ఒక్క లబ్ధిదారుడికీ నిధులు విడుదల కాలేదు. ప్రభుత్వంపై అదనపు భారం లేకుండా ఇప్పటికే జమ అయిన ఈ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, ఇల్లందకుంట మాజీ ఎంపీపీ పావని వెంకటేశ్, మొలుగు దిలీప్, నాగి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్



వాస్తవం : ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల పోతుగల్ గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో 13 వ మహాసభ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కార్మిక,కర్షక,ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని, కార్మికులు ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాల నుంచి 29 కార్మిక చట్టాలను విడదీసి నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించారని పేర్కొన్నారు.ఈ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు మేలు చేసే విధంగా కార్మిక వర్గాన్ని కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా తయారు చేయాలని చూస్తున్నారు. ఈ నెల 20 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సంఘం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్ సిపిఐ మండల కార్యదర్శి విద్యా నర్సన్న సిపిఐ నాయకుడు అనవేని బూదయ్య,ఎల్లం,అనమేని రాజు,మల్లన్న,,గీస వెంకటేష్ కుర్ర రాజు,పరశురాములు, అనంతరాజు, కుమ్మరి కనకయ్య,రాగం రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన



వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండలం కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మంగళవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం యొక్క బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో మే రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతులకు ఈ అంశాల పైన అవగాహన కల్పించారు. పంటలకు సిఫారసు చేసిన మోతాదులోనే యూరియాను ఉపయోగించడం, పచ్చిరొట్ట ఎరువులు, వర్మి కంపోస్ట్, పశువుల ఎరువు వాడటం, భూసార పరీక్ష ఫలితాలను బట్టి పంటకు ఎరువులను అందించటం, చీడపురుగుల ఉధృతిని బట్టి రసాయన ఆధారిత పురుగు మందులను అవసరం మేరకు మాత్రమే ఉపయోగించటం, పంటల్లో సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించడం,పంట వైఫల్యాల సమయంలో పంట బీమా పొందడానికి, నష్టపరిహారం కోసం పంట కోసం కొనుగోలు చేసిన వివిధ విత్తనాలు, రసాయనిక ఎరువులు, రసాయనిక మందుల కొనుగోలు రసీదులను భద్రపరచడం, సాగునీటి యాజమాన్యం, బిందు సేద్యం, తుంపర సేద్య పద్ధతుల వాడకం, నీటి కుంటల నిర్మాణం,సుస్థిరమైన వ్యవసాయం కోసం పంట మార్పిడి, పంట వైవిధ్యకరణ, కూరగాయల సాగు, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను నాటడం, పి జె టి ఏ యు యూట్యూబ్ ఛానల్, పి జె టి ఏ యు వారి చేను కబుర్లు రేడియో కార్యక్రమాన్ని ఉపయోగించడం ద్వారా వ్యవసాయ సంబంధిత సమాచారాన్ని తెలుసుకోవడం అనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.అనంతరం రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలతో అధికారులతో పంటకు సంబంధించిన విషయాలపై చర్చించి సందేహాలను నివృత్తి చేశారు. రైతులు ఈ కార్యక్రమంలో తెలుసుకున్న అంశాలను పాటిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, డాక్టర్ జె రాజేందర్, డాక్టర్ హిందూజ, ఎన్ఎ,ఏ డి ఏ రామారావు, మండల వ్యవసాయ అధికారి పి సందీప్, మండల ఉద్యాన అధికారి సి హెచ్. లోకేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయలు ఎల్లయ్య, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బండ నర్సయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు. మ్యాకల ప్రభాకర్, మండల లింబయ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు జె రమేష్, ఎ సహజ, బి హేమాజీ, ఎన్ శ్వేత, ఎల్ స్రవంతి, విద్యార్థులు, బిఅఖిల్, ఇ దివ్య, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# మైనారిటీ సంక్షేమ గురుకులాల్లో ప్రవేశాలకు ఆహ్వానం

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అడ్మిషన్ల పోస్టర్ ఆవిష్కరణ

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అర్హులైన మైనార్టీ విద్యార్థులు మైనార్టీ సంక్షేమ గురుకులాల్లో చేరాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు.మైనార్టీ సంక్షేమ విద్యాసంస్థల్లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆ విద్యాసంస్థ బాధ్యులతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడలో మైనార్టీ గురుకుల సంక్షేమ విద్యాసంస్థలు ఉన్నా



యని తెలిపారు. ఆయా విద్యాసంస్థల్లో ఐదవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు తరగతులు కొనసాగుతాయని వెల్లడించారు. ఈ విద్యా సంవత్సరం ఐదవ తరగతిలో ప్రవేశానికి 60 సీట్లు (మైనార్టీ పిల్లలకు) కలవని, 6 నుంచి 8వ తరగతి వరకు బ్యాక్ లాగ్ సీట్లు భర్తీ చేస్తారని పేర్కొన్నారు. సిరిసిల్ల విద్యాసంస్థలో ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ, బైపిసిలో కలిపి మొత్తం 80 సీట్లు కలవని, వేములవాడలోని విద్యాసంస్థలో ఎం ఎల్ టీ (మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్) 30, డెయిరీ టెక్నాలజీ కోర్సులో 40 సీట్లు కలవని వివరించారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 79950 57908 73311 70865 లతో సంప్రదించాలని సూచించారు.ఈకార్యక్రమంలో మైనార్టీ గురుకుల విద్యాసంస్థల జిల్లా ఇంఛార్జి భారతి, ఆయా విద్యాసంస్థల ప్రిన్సిపాల్ లు లక్ష్మీనారాయణ, ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం




వాస్తవం : రామగిరి

రామగుండం-3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు సంఘం అయినటువంటి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులతో గురువారం జి.యం.కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎం.రామచంద్రారెడ్డి,ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో భాగంగా రామగుండం-3 ఏరియా ఉపరితల గనులలో ఖాళీగా ఉన్న టెక్నీషియన్లను,సూపర్వైజర్లను అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో పని చేస్తున్న సీనియర్ సీనియర్ టెక్నీషియన్లకు అవకాశం కల్పించడం,అడ్రియాల లాంగ్ వాల్ గనిలో పనిచేస్తున్న వారికి గమ్ షూస్ కంపనీ ఇవ్వడం,నూతన ఎస్.డి.ఎల్, ఎల్.హెచ్.డి లు కొనుగోలు చేయడం,అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో అందరికీ అలవెన్సు ఇవ్వడం,ఓసిపి-1,ఓసి పి- 2 లలో గ్రేడర్స్,డోజర్స్,వాటర్ ట్యాంకర్స్ అవలబులిటి పెంచి అందుబాటులో ఉంచడం,సెంటినరీ కాలనీ లోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఓపెన్ జిమ్ పరికరాలు అమర్చడం,పబ్లిక్ పార్క్ లో పిల్లలు ఆడుకునేందుకు జారుడు బల్లలు,కుర్చీలు మొదలగు పరికరాలు అమర్చడం,మోటర్ వెహికిల్ డ్రైవర్లకు బూట్లు ఇవ్వడం,కాలనీ గనుల వద్ద కోతుల బెడదను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవడం లాంటి ఎనిమిది అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా జి.యం.లు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు వై.వి.రావు,డి.తిరుపతి రావు,గంగాధర్,రాజు,ఎస్వోటుజిఎంలు బండి సత్య నారాయణ, బి.వి.సత్యనారాయణ,ప్రాజెక్ట్ ఆఫీసర్లుజె.రాజశేఖర్, ప్రవీణ్.వి.ఫాంటింగ్,విభాగాధిపతులు కె.చంద్రశేఖర్,బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్,ఉదయభాస్కర్,చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పౌరసంబంధాల అధికారిగా కృష్ణమూర్తి



వాస్తవం : మంచిర్యాల ప్రతినిధి

మంచిర్యాల జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారిగా ఎం కృష్ణమూర్తి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ సభావత్ మోతిలాల్ లను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. జయశంకర్ (భూపాలపల్లి) జిల్లాలో ఓడిగా విధులు నిర్వహిస్తున్న కృష్ణమూర్తి పూర్తి అదనపు బాధ్యతలతో మంచిర్యాల జిల్లాకు వచ్చారు. ఇంతకు క్రితం ఇక్కడ విధులు నిర్వహించిన డిపిఆర్ఓ శారదను జిల్లా కలెక్టర్ సరెండర్ చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, వివిధ కార్యక్రమాలు ప్రజలకు పాత్రికేయుల ద్వారా తెలియజేయడంలో తన వంతు బాధ్యత పోషిస్తానని పేర్కొన్నారు.

# మహిళా కమిషన్ సభ్యురాలు రేవతి సందర్శన



వాస్తవం : సిరిసిల్ల

తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు రేవతి మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లాను సందర్శించారు.దీనిలో భాగంగా రాజన్న సిరిసిల్లజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ని కలిసి జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ కార్యక్రమాలను చర్చించారు. అంగన్వాడీ కేంద్రాలకు 50 కొత్త భవనాలు, 46 పాత భవనాలకు నిధులు మంజూరు చేయడం పట్ల మహిళా శిశు సంక్షేమ శాఖ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్నందుకు కలెక్టర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే సఖి కేంద్రంను సందర్శించి అక్కడ గృహహింస బాధితులు ఎదుర్కొంటున్నటువంటి పలు సవాళ్లను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తదానంతరం జిల్లా సంక్షేమ అధికారితో రివ్యూ నిర్వహించి జిల్లాలో గృహహింస బాధితులకు సత్వర న్యాయం అందించేలాగా కృషి చేయాలని సూచించారు తదినంతరం మండేపల్లిలోని ప్రభుత్వ వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించి అక్కడ మహిళలకు వృద్ధులకు అందుతున్నటువంటి సదుపాయాల గురించి ఆరా తీశారు.ప్రత్యేకంగా అక్కడ ఏర్పాటు చేసిన గార్డెనింగ్, ఏసీ వసతులను చూసి చాలా సంతోషం వ్యక్తం చేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా సంక్షేమంలో ముందున్నదని కొనియాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారికత సిబ్బంది రోజా,రమ్య,సఖి కేంద్రం సిబ్బంది మమత,ప్రభుత్వ వృద్ధులఆశ్రమం సిబ్బంది మమత పాల్గొన్నారు.

# వ్యక్తి ఆత్మహత్యకు కారణమైన, వ్యక్తి పై కేసు నమోదు రిమాండ్‌కు తరలింపు




వాస్తవం : తంగళ్ళపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లాతంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన కడమంచి స్వరూప, భర్త స్వామి, కులం బేడ బుడగజంగం, అను ఆమె పోలీస్ స్టేషన్లకు వచ్చి ఇచ్చిన దరఖాస్తు తన భర్త (మృతుడు) కడమంచి స్వామి, తండ్రి చంద్రయ్య, వయసు 34 సంవత్సరాలు, కులం బేడ బుడగజంగం అను అతనితో అదే గ్రామానికి చెందిన టేకు ప్రేమ్ కుమార్ తండ్రి వెంకటయ్య అతడు ఫిర్యాది భర్తతో ఇంటికి అప్పుడప్పుడు వస్తుండేవాడు అని, ఇట్టి క్రమంలో ప్రేమ్ కుమార్, ఫిర్యాది భర్త లేని సమయంలో ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి బలాత్కారం చేయబోయినాడని, ఈ విషయం గురించి కుల పెద్దల సమక్షంలో మాట్లాడి, ప్రేమ్ కుమార్‌కు జరిమానా విధించడం చేసినారని, అందరి ముందే ప్రేమ్ కుమార్, ఫిర్యాది భర్తను అవమానకరంగా బూతులు తిట్టి "నీవు చావు పోరా" అని తిట్టగా అట్టి విషయం మనసులో పెట్టుకున్న ఫిర్యాది భర్త తేదీ:-13.05.2025 రోజున ఉదయం 3 గంటల సమయంలో ఉరివేసుకొని చనిపోయినాడు అని, దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి నేరస్తుని అరెస్టు చేసి జైలుకు తరలించడం జరిగిందని ఎస్ఐ రామ్మోహన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# హుజురాబాద్ నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు



వాస్తవం : హుజురాబాద్

ఇందిరమ్మ ఇళ్ల విషయంలో హుజురాబాద్ నియోజకవర్గానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని,ప్రస్తుతం ఇచ్చిన ఇళ్ళతో పాటు రెండవ విడుత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ విషయంలో ఎక్కువ కేటాయించాలని రాష్ట్ర రెవెన్యూ ,సమాచార,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ప్రణవ్ బాబు కోరారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్.మంగళవారం మంత్రి కార్యాలయంలో ఆయన్ని కలిసిన అనంతరం ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి విషయాలపై చర్చించారు. ఇళ్ల ఎంపిక విషయంలో పారదర్శకత పాటించామని,అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇంటి నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు.పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఒక్క లబ్ధిదారునికి కూడా ఇల్లు ఇవ్వలేదని,డబుల్ బెడ్ రూమ్ పేరుతో నియోజకవర్గంలో ఒక్క ఇల్లు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెట్టారని,ప్రజలకు మంచి చేయాలని ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంటే రాజకీయ ఉనికి కోసం ఆటంకాలు సృష్టించాలని ప్రజలని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.దీనిపై ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విడతల వారీగా ఇళ్ల ఎంపిక జరుగుతుందని,దళితులకు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ముందు ఉంటామని,ఇళ్ల నిర్మాణ విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, దళారి వ్యవస్థ లేకుండా చూస్తున్నామని,ఎవరైనా డబ్బులు ఇవ్వమని అడిగితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# శ్రీ బద్ది పోచమ్మ దేవత తల్లికి బోనాలు



వాస్తవం : వేములవాడ

దక్షిణ కాశిగా పేరుగాంచిన సుప్రసిద్ధి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ బద్ది పోచమ్మ దేవత తల్లికి మంగళవారం భక్తులు బోనంతో బయలుదేరి నైవేద్యాలు సమర్పించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శించిన అనంతరం శ్రీ బద్ది పోచమ్మ తల్లిని బోనంతో దర్శించుకుని మొక్కులు సమర్పించడం ఆనవాయితీ. పట్టణంతోపాటు తదితర ప్రాంతాల నుండి తరలివచ్చిన ఇంటిల్లిపాది భక్తులు వేములవాడ రాజన్నను దర్శించుకుని మొక్కులు సమర్పించి శ్రీ బద్ది పోచమ్మ తల్లికి మొక్కలు సమర్పించారు. శ్రీ బద్ది పోచమ్మ దేవాలయంలో భక్తుల రద్దీ నెలకొంది. భక్తులకు అనుగుణంగా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# ఘనంగా శ్రీ కోదండ రామస్వామి ఉత్సవాలు



వాస్తవం : అడ్డగూడూరు

మండల కేంద్రంలో శ్రీ కోదండ రామాలయం వార్షికోత్సవ వేడుకలను మంగళవారం  నిర్వహణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి ఆలయంలో కమిటీ సభ్యులు, భక్తులు, పూజా కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఎడ్ల బండ్లు, ట్రాక్టర్ లతో  గుడి చుట్టూ ప్రదక్షణలు చేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ చైర్మన్ నారబోయిన వెంకటేశం, అర్చకులు కాటూరి వెంకటాచార్యులు, సీతారామ శర్మ, వేణుగోపాల చార్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# పిల్లలను మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా చూడండి సి ఎన్ రెడ్డి

వాస్తవం : జూబ్లిహిల్స్

జూబ్లీహిల్స్ నియోజక వర్గం రహమత్ నగర్ డివిజన్  కార్పొరేటర్ కార్యాలయం లో మంగళ వారం యాంటీ డ్రగ్స్ అవేర్ నెస్ కార్యక్రమం నిర్వహించారు రహ మత్ నగర్ కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ హైదరాబాద్ సిటీ పోలీస్ సమక్షం లో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి మాట్లాడుతూ తల్లి తండ్రులు తమ పిల్లలను ప్రవర్తన పరిశీలిస్తూ చెడు అలవాట్లకు గురికాకుండా మత్తు పదార్త జోలికి వెళ్లకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూసఫ్ గూడా 19 సర్కిల్  డిప్యూటీ కమిషనర్ జకీయ సుల్తానా, డి పీ వో వెంకట కిషన్ , వెంకట్ రమణ, ప్రాజెక్టు మేనేజర్ సత్యనారాయణ, వాలంటీర్లు రవి శంకర్, శిరీష రెడ్డి, క్యూర్ ట్రైనర్ లు ఎస్. సుధాకర్, మధుసూదన్ రెడ్డి, పాల్గొన్నారు వారితో పాటు పెద్ద ఎత్తున  మహిళ సంఘం మహిళలు ,స్థానిక డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# పోలీస్ విధులకు ఆటంకం పరిచిన వ్యక్తిపైన కేసునమోదు

## పోలీస్ స్టేషన్‌కు మద్యం తాగి వచ్చి పోలీస్ విధులకు ఆటంకం పరిచిన వ్యక్తి పై కేసునమోదు ఇల్లంతకుంట ఎస్సై శ్రీకాంత్ గౌడ్



వాస్తవం : ఇల్లంతకుంట

ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌లో నర్శక్కపేట గ్రామానికి చెందిన బొల్ల బాల్ రెడ్డి అదే గ్రామానికి చెందిన ఫిర్యాదు దారునితో వచ్చి తాగిన మత్తులో పోలీస్ స్టేషన్ కు సిబ్బంది పై దురుగా ప్రవర్తించి విధులకు ఆటంకం కలిగించినాడని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు అతనికి డ్రాంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేయగా 142/100 ఎంఎల్ వచ్చిందని ఇతని పై గతంలో కూడా మూడు కేసులు ఉన్నాట్లు తెలిపారు ఇలా ఎవరైనా పోలీస్ విధులకు ఆటంకం కలిగించినట్లైతే కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.


